Aum Sri Sairam

# Sri Sathya Sai Seva Organisations Andhrapradesh

State President

Sri Sathya Sai Saran,
MIG-8,
APHB Colony,
Old Srikakulam,
Srikakulam-532001

సర్క్యులర్ నం: 06/SP/AP/Shivaratri-2022 ది. 19/02/2022

ఓం శ్రీ సాయిరాం

## వందే సాయి శివంకరం

(మహా శివరాత్రి ప్రత్యేక కార్యక్రమం)

సాయి సోదర సోదరీమణులకు సాయిరాం

"ఆత్మా త్వం గిరిజామతిః సహచరాః ప్రాణాః
శరీరం గృహం పూజాతే విషయోప భోగరచనా"

శివరాత్రి, మంగళప్రదమైన రాత్రి, చంద్రునికి మన మనస్సుకి సన్నిహిత సంబంధం ఉన్నది. చంద్రునికి పదహారు కళలు ఉన్నట్లే మానవుని మనస్సుకు కూడా పదహారు కళలు ఉంటాయి. మహాశివరాత్రి నాడు చంద్రునికి పదిహేను కళలు పోగా ఒక కళతో మాత్రమే ఉంటాడు. దైవసన్నిధి చేరడానికి అతి సమీపంలో ఉంటాడు. దైవత్వానికి అతి సమీపమునందున్న ఈ స్థితిలో చిత్తశుద్ధితో నామస్మరణ చేస్తే అతి సులభంగా ధన్యులం కావచ్చు. కనుక మహాశివరాత్రి నాడు అన్యచింతనలకు అవకాశమీయకుండా దైవ చింతనతో కాయమును, కాలమును సద్వినియోగం చేసుకోవటం అత్యవసరం.

ఈ సంవత్సరం (2022) మార్చి 01 (మంగళవారం) మహాశివరాత్రి పండుగ మన ఆంధ్రప్రదేశ్ లోని, శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో అత్యంత వైభవంగా జరుపుకోవాలని, కింద తెలిపిన కార్యక్రమాలు నిర్వహించాలని మనవి. మీ జిల్లాలలోని సమితి/భజన మండలులలో యథావిధిగా, ప్రాతఃకాలంలో ఓంకారం, సుప్రభాతం, నగరసంకీర్తనతో మహాశివరాత్రి కార్యక్రమాలు శుభారంభం చేసుకోగలరు

1) **శివోహం:** శ్రీ సత్యసాయి సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమిష్ పాండ్య గారి సర్క్యులర్ లోని సూచనల మేరకు, మహాశివరాత్రి జాతీయ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మన ఆంధ్రప్రదేశ్ లోని సాయి కుటుంబ సభ్యులంతా ఉదయం 10 గం నుండి 10.40 ని వరకు శ్రీ రుద్రపారాయణం లో పాల్గొనాలి. దేశవ్యాప్తంగా 12 గంటలు పాటు జరిగే అఖండ శ్రీ రుద్రపారాయణం కార్యక్రమం లో పైన పేర్కొనబడిన సమయం మన రాష్ట్రానికి కేటాయించిన టైం స్లాట్. ఈ కార్యక్రమం యూట్యూబ్ లింక్ ద్వారా నిర్దేశించిన లీడ్ చాంటర్స్ ద్వారా రిలే అవుతుంది ఆ లింక్ ను అనుసరిస్తూ భక్తులు తమ ఇండ్లల్లో కానీ మందిరాలలో కానీ ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చును. యూట్యూబ్ లింక్ త్వరలో అందజేయబడును. జిల్లా అధ్యక్షులు వారి జిల్లాలలో జరిగిన కార్యక్రమ వివరాల రిపోర్ట్ కొన్ని ఫొటోస్ తో సహా రాష్ట్ర వేదపోషణ సమన్వయకర్తకు పంపగలరు.
2) **సాయి లింగేశ్వరాభిషేకం:** మీ జిల్లాలలో వీలైనన్ని చోట్ల రుద్రాభిషేకం, ఏకవారం(1) అయినా, శక్త్యానుసారం ఏకాదశ(11) రుద్రాభిషేకం నిర్వహించుకోగలరు.
3) **అఖండ నామ సంకీర్తన:** ప్రత్యేక నామసంకీర్తన (భజన) కార్యక్రమం సాయంత్రం 6 గం.నుండి లింగోద్భవ కాలం వరకు (అర్ధరాత్రి 12 గం.) నిర్వహించాలి. ఇంకా ఉత్సాహంగా నిర్వహించదలచిన వారు పూర్తిగా సాయంత్రం 6 గం. నుండి మరునాటి ఉదయం 6 గం. వరకు అఖండ నామసంకీర్తన చేయగలరు.
4) **శ్రీ వటవృక్ష ప్రదక్షిణ కార్యక్రమం:** మీ జిల్లాలలో, ఏ ప్రదేశాలలో వటవృక్ష (ధ్యానవృక్షం) స్థాపితం జరిగిందో అక్కడ పరిశుభ్రం చేసి శ్రీ సత్యసాయి గాయత్రి మహా మంత్రాన్ని 11 సార్లు పఠిస్తూ 3 ప్రదక్షిణాలు చేసి హారతి ఇవ్వవలెను. ఈ కార్యక్రమం యువజన విభాగం సమన్వయకర్తల పర్యవేక్షణలో ఉత్సాహంగా నిర్వహించుకోగలరు.

పైన పేర్కొనబడిన కార్యక్రమాలన్నీ, మీ సమితిలలో జరుగు మహాశివరాత్రి కార్యక్రమాలతో బాటుగా వీటిని తప్పక చేయగలరు.

**మనవి:** ఈ ప్రత్యేక కార్యక్రమంలోని, 1 మరియు 2 అంశాలు శ్రీ రుద్రపారాయణం, శ్రీ రుద్రాభిషేకంకి సంబంధించి, వివరాలకు శ్రీ సత్యసాయి వేదపోషణ రాష్ట్ర సమన్వయకర్త, **Dr.** హరిప్రసాద్ శర్మ ని (9440686888) సంప్రదించగలరు. కార్యక్రమం తర్వాత రిపోర్ట్, కొన్ని ఫొటోస్ కూడా వారికి పంపగలరు.
అదేవిధంగా పై అంశాలలోని 3వ కార్యక్రమం అఖండ నామసంకీర్తనకు సంబంధించి రిపోర్ట్ ఫొటోస్ తో సహా కుమారి సాయి అరుణ (9866623706) రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగం సమన్వయకర్త (మహిళ) కు పంపగలరు. పైన సూచించిన 4వ కార్యక్రమం రిపోర్ట్ ను, చిత్రాలతో సహా శ్రీ సుబ్బారావు గారికి (9866439081) రాష్ట్ర సేవాదళ్ సమన్వయకర్తకు పంపగలరు.

జై సాయిరాం.

సదా శ్రీ సత్య సాయి భగవానుని సేవలో

(ఆర్. లక్ష్మణరావు)
రాష్ట్ర అధ్యక్షులు

Mobile: 9440168606, Mail ID: sp.ap@ssssoindia.org, rlaxmanarao@rediffmail.com,